# హీరో ఆర్ విలన్

మహో భార్గవ్

"అన్నట్లు అభిరామ్—మమ్మీ తెలిసిన వాళ్ళింటికి మ్యారేజ్‌కు వెళ్ళింది. నేను, విమల ఆఫీస్ నుంచి నేరుగా మూవీకెళ్ళి వస్తాం. కీవ్ తీసుకెళ్ళిపోతావా? మాతో మూవీ కొస్తావా?"

కాగితాలు డెస్కులో సర్దుతూ అన్నది వైజయంతి.

అభిరామ్ కాసేపు ఏమీ మాట్లాడలేదు. అతనికి మొదటినుంచి మొహమాటం అల వాటయిపోయింది. ఈ ఆఫీసులో చేరి నాలుగు నెలలైంది. వైజయంతే చొరవ తీసుకొని అతని మొహమాటాన్ని కాస్తకాస్త వదలిస్తున్నది. అభిరామ్ వైజయంతి ఇంట్లో పేయింగ్ గెస్ట్. అభిరామ్ అసలు పేరు వామనరావు. వైజయంతే అభిరామ్‌గా మార్చింది. నిజానికి వామనరావు నుంచి రూపపి మంచి పర్సనాలిటీ గల యువకుడు. ఆ పేరే సరయినది.

ఆఫీస్‌లో చేరిన రెండు నెలలకు అనుకోవచ్చు.

"ఏమిటండీ— వామనరావుగారు..మరీ అంత రిజర్వ్‌డ్‌గా ఉండిపోతారు. ఆరోగ్యానికి మంచిది కాదండి ఈ ఆఫీసులో నేను, విమల...నిరంజన్ - భాస్కర్ అందరం ఫ్రీగా మూవ్ అవుతాం. మీకెలా ఉందోగాని మీవల్ల మాకు ఇబ్బందిగా ఉంది...కాస్త ఫ్రీగా మూవ్ అవుదురూ!"

వామనరావు జీవంలేని నవ్వు నవ్వాడు.

ఆ తరువాత రోజులలో ఆ నవ్వుకు జీవం వచ్చింది.

"మీ రూమ్‌కి మమ్మల్నొకసారి ఇన్వైట్ చేయండి వామనరావుగారూ సరదాగా వస్తాం..." వైజయంతి అంది ఒకసారి.

"రూమ్ కాదండి.వరుసకు మామయ్య అయే ఒకాయన ఉన్నాడు. వాళ్ళింట్లో

ఉంటున్నాను" తడబడుతూ అన్నాడు వామనరావు.

"ఓ... ఐ సీ" వైజయంతి భారంగా విట్టూర్చింది.

ఆ తరువాత ఓ రాత్రి వైజయంతి వాళ్ళు ఏదో హోటల్ కెళితే అక్కడ ఫోంచేస్తూ కనిపించాడు వామనరావు.

ఆ రెండవరోజు వైజయంతి అంది.

"మీ మావయ్యగారింట్లో మిమ్మల్ని చూసాను కాని మీ కొలీగ్ ఇంటికి పేయింగ్ గెస్ట్‌గా షిఫ్ట్ కండి. అటు మీ కొలీగ్‌వాళ్ళకి కొంత ఆర్థికంగా సహాకరించినట్టవుతుంది. ఇటు మీకు హోమ్లీ ఫుడ్ దొరుకుతుంది."

వామనరావు మాట్లాడలేదు.

"మీ రూపానికి, మీ పర్సనాలిటీకి - మీ సంగిరితనానికీ అసలు సరిపోవడం లేదు వామనరావుగారు...అబ్బా ఈ పేరొకటి.. మార్చుకుందురూ" నవ్వుతూ అంది.

ఆ కోరిక మనసులోనే ఎప్పటినుంచో వుంది.

అదిప్పుడు వైజయంతి మాటతో జీవం పోసుకుంది.

"ఇదివరకే అనుకున్నానండి. కాని ఆ పేరు కేమయిందిః దశావతారాల్లో ఒకటి ...అవి సర్దిచెప్పేవారు" వామనరావుకి ఆశ్చర్యంగా ఉంది, తను మాట్లాడగలుగుతున్నాడంటే.

"హిపోక్రసీ-సంగిరితనం పోవాలండి మీలో...హోటల్ మీల్స్ చేస్తున్నామ అని ఉన్నది ఉన్నట్లు చెపితే...ఇవాళ మీరు దొరికిపోయినప్పుడు ఇలా అనవలసివచ్చేది కాదుగదా! అనాదే అనుండే దావిన్ని. అలాగే మీకు పేరు మార్చుకోవాలనిపించింది. మార్చుకోవడమే. మీపేరుకి ఎవరో సర్దిచెప్పడం ఏమిటి...చైనాలో మూడేసి పేర్లు వాడతారట. పుట్టగానే తల్లిదండ్రులు పెట్టేపేరు ఒకటి...పాఠశాలలో ఒకటి...ఆ తరువాత ఊహ తెలిసాక వ్యక్తి తన కిష్టమైన పేరు పెట్టుకోవచ్చు... వామనుడి పాత్ర మానవ జీవన పరిణామంలోని ఒక దశకు సంకేతం...అంతమాత్రంచేత శారీరక లోపాల్ని పేర్లుగా వాడతామా? మార్చుకోండి యిప్పుడు."

"మీరే మార్చండి..."

"అలా అన్నారు. బాగుంది...'అభిరామ్' చాలా బాగుంటుంది. రేపే ప్రకటన ఇవ్వండి పేపర్లలో- ఈలోగా రిజిష్టర్‌కు ప్రయత్నాలు చేద్దాం...మరి 'పేయింగ్ గెస్ట్'గా ఎప్పటినుంచి వస్తారు?" నవల పేజీలు తిప్పుతూ అన్నది వైజయంతి.

అటునుంచి సమాధానం లేదు.

"బలవంతం లేదు లెండి— మీ ఇష్టం" నవలలోంచి దృష్టి తిప్పకుండానే అన్నది వైజయంతి. ఆ హాటకు వర్క్ లేదు. ప్రైవేట్ ఫర్మ్. అడిగి వెళ్ళిపోవచ్చు కూడా.

మళ్ళీ మౌనం.

"మొహమాట పడుతున్నారా?" వైజయంతి ప్రశ్న.

"అది కాదండీ... మీరేమిట్లు?" నసిగాడు వామనరావు ఉరఫ్ అభిరామ్.

"ఈ మాట ఇంకెవరైనా అని ఉంటే పళ్ళు రాలగొట్టి ఉండును..." బిత్తర పోయాడతను.

"అది యీ నవలలో డైలాగులెండి. మీరేదో అన్నట్లున్నారు-" నవలలోంచి తలెత్తి అంది వైజయంతి.

చెమట్లు పట్టేసాయి అతనికి.

"చూడండి-మన వేష-భాషలు ఆధునికంగా మారగానే సరిగాదు. వ్యవహారంలో ఆధునికత వుండాలి. అవసరాలు తీరిపోయినా వాటి అవశేషాలను పట్టుకు వేళ్ళాడ్డం అనాగరికం...మీరు 'పేయింగ్ గెస్ట్'గా వస్తే రావచ్చు లేకపోతే మానొచ్చు. అది మీ ఇష్టం. మీ ప్రశ్నకు చెప్పడం చెప్పకపోవడం నా యిష్టం. మీ అందానికి- పర్సనాలిటీకి...ఆధునిక భావాలు లేనిదీ జీవకళ లేదు మిష్టర్" నవల మూసేసి హాండ్ బ్యాగ్ తీసుకుని లేచింది వైజయంతి.

"రేపటి నుంచి వస్తున్నాను" తల దించుకునే అన్నాడతడు.

"దట్స్ గుడ్..." మెచ్చుకోలుగా అంది వైజయంతి.

ఈ యువకుడు పెరిగిన వాతావరణం చాలా ఛాందసమైనదై వుండాలి. ఆ మధ్య మాటల్లో తేలిన విషయాలు పూర్తిగా స్పష్టంగా తెలియకపోయినా అతనికి తండ్రంటే ఇష్టం లేదు...సమయం వచ్చినప్పుడు అతనే చెపుతాడు. అందు బాటులోకి వచ్చిన ఈ యువకుర్ని సంస్కరించి తీరాలనుకున్నది వైజయంతి.

"ఏమిటి వస్తావా మూవీకి 'గోరింటాకు'కి. మేం రెండోసారి చూడడం... మవ్వు వ లే చూడలేదనుకుంటాను. రారాదూ!"

అభిరామ్ సినిమాలు చూడడం వ్యర్థం అని భావించే వ్యక్తి. వైజయంతే మనిషికి ఏదో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ ఉండి తీరాలని మారిపోసాక నిజమే నని పించి ఒకటో రెండో చూశాడు. వెళితే బాగుండును.

"పద...ముగ్గురం కలిసే వెళదాం. ఫెంటాస్టిక్ మూవీలే..." ముగ్గురు సినిమాకు వెళ్ళారు.

సినిమా తొలిసీన్సులో అభిరామ్‌ను జాగ్రత్తగా గమనించింది వైజయంతి. తనకు కలిగిన అనుమానం నివృత్తి చేసుకోవడం కోసమే ఆ సినిమాకు తీసుకొచ్చింది.

సినిమా వదిలాక ఆకలి లేదని ఇంటికి రానన్నాడు అభిరామ్. వైజయంతి బలవంతం చేసి తీసుకువెళ్ళింది.

చాలా ముభావంగా ఉన్నాడు అభిరామ్.

"చలించిపోయేరా సినిమా చూసి... ఉంటారండి అలాంటి తండ్రులు. కారణం కూడా ఉంది లెండి. అన్ని

అరాచకాలు భరిస్తూ ప్రాతి వత్యం ముసుగని ఆత్మ వంచన చేసుకుంటూ పడి వుండే స్త్రీ లున్నంతవరకు అలాంటి పురుషులు ఉండనే వుంటారు- ఐనా ఖంగారు పడవలసిన దేమీలేదు మానవ జీవనపరిణామంలో ఇదీ ఒక దశే-గుంపు పెళ్ళిళ్లు - జంట వివాహాలు-దంపతీ వివాహాలు-దశలు మారుతూ వచ్చిన మానవుడు సహజీవనంలోకి అడుగు పెట్టబోతున్నాడులెండి." అంతా అనేసి అభిరామ్ వైపు చూపింది వైజయంతి.



అతడు తన మాటల్ని ఇంతవరకటిలా ధ్యానగా విన్నట్లు అనిపించలేదు. అతని వాలకం ఏదో చెప్పాలని తలుస్తున్నట్లుగా కనపడింది. అదే వైజయంతికి కావలసింది.

లావాలాంటి బాధల గాథల్ని వెళ్ళగక్కిన తరువాత మనిషి ఎంతో కొంత ప్రశాంతి పొందుతాడు.

అభిరామ్ తనే చెప్పసాగాడు

"నేను నా తండ్రిని ద్వేషిస్తూనే ఇల్లు వదిలాను అతనికి లేని వ్యసనాలు లేవు. అయినా అమ్మని నమ్మ చెల్లిని అందర్నీ శాసిస్తాడు. సినిమాకు వెళ్ళాలంటే అతను ఏ కేంపులకు వెళ్ళినప్పుడో-వెళ్ళాలి. ఆట చూస్తూ సడన్‌గా వచ్చేసాడేమో భయపడుతూ చూడాలి. అతనికి నచ్చిన వంటలు- అతనికి నచ్చిన పుస్తకాలే చదవాలి. అంతా అయన శాసనం. అమ్మని చితకబాదుతుంటే చూడలేక పోయేవాడిని. చెల్లి ఒకసారి ఫ్రెండ్స

బలవంతంమీద సినిమాకు వెళ్ళింది. ఖర్మకాలి– ఆ కేంటిన్‌కే చాయ్ తాగడానికి వెళ్ళాడట ఈ మహానుభావుడు. అక్కడ ఆ ఫ్రెండ్స్ ముందే నానా మాటలూ అని– ఉన్న పళంగా లాక్కువచ్చేసేడు ఇంటికి. బెల్ట్‌తో చితకబాదేడండి... ఎప్పుడూ లేనంత ఆవేశం పొంగుకు వచ్చింది. చెల్లి ఆ దెబ్బలు భరించి కన్నీళ్ళ మధ్య ఒకే ఒక మాటంది. తిండికోసం– గుడ్డ కోసం నీ మీద ఆధారపడి ఉండబట్టి నా స్నేహితుల ముందు కన్నతండ్రివే ఐనా కసాయితనంతో అవమానించావు– ఇంకెన్నాళ్ళు నీ అధికారం నా మీద... అని– అది అన్నట్లే చేసిందండి– స్నేహితుల సహకారంతో ఉద్యోగం చూసుకుని వర్కింగ్ విమెన్స్ హాస్టల్‌లో చేరింది– నేను ఇలా వీధిన పడ్డాను. అమ్మను ఈపాటికి చంపేసి ఉంటాడు– దుర్మార్గుడు."

"పొరపాటు మిష్టర్ అభిరామ్– మీ చెల్లెలు అసలు స్థితికి మూలమేమిటో గ్రహించి సరయిన పనిచేసి అతని అహంకారాగ్నికి దౌష్ట్యానికి కోరలు పీకేసింది. నువ్విలా వచ్చేసావు– ఈ శాడిస్టుల్ని అనవసరంగా నిందించి లాభం లేదులే– దీనికి ఆర్థిక– సామాజిక– రాజకీయ కారణాలున్నాయి. ఆ కారణాలను సవరించాలి. అది వేరే విషయం– మీ అమ్మ కూడా అలానే చేస్తుందేమో అని జడిసి కాస్త తగ్గిస్తాడు శాడిజాన్ని– మరిచిపో ఆ నైట్‌మేర్– ఈ పూటకి ఇక్కడే పడుకో..."

వైజయంతి లేచి వెళ్ళబోతూ వెను తిరిగి అంది.

"ఈ పురుషాధిక్యతకు – మూలం వివాహ వ్యవస్థ– దాన్ని కూలదోస్తే అన్ని ఆధిక్యాలూ కూలిపోతాయి." అని వెళ్ళిపోయింది. వరండాలో మంచం వాల్చేందుకు.

అభిరామ్‌కు వైజయంతి సాహచర్యంలో ఎంతో వెలుగు దొరికినట్లుగా ఉంది. నలుగురిలో మూవ్ కాగలుగుతున్నాడు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా ప్రకటించగలుగుతున్నాడు. మంచి సాహిత్యం చదువుతున్నాడు. సినిమాలు చూస్తున్నాడు. 'ప్యాసా' 'గైడ్' 'పాకీజా' లాంటి చిత్రాలని ఇప్పుడు చూస్తుంటే– ఇంతంత కళాఖండాన్ని చూడకుండా తను ఉన్నాడా? వైజయంతి ఎదురవకపోతే ఈ మహా ఆరామంలో ఆ చిత్ర పరిమళాలు గుబాళించేవా?

ఇవాళ ఇంకా ఫ్రెష్‌గా ఉంది.


వైజయంతిముందు అంతా చెప్పేశాడు.

చెల్లికి రేపు ఉత్తరం రాయాలి. అమ్మ ఎలా ఉందో తనకైనా తెలుపేమో;

ఎప్పుడూ లేనంత ప్రశాంతంగా నిద్ర పట్టింది అభిరామ్‌కు ఆ రాత్రి.

ఆలస్యం చేయకుండా మర్నాడే ఉత్తరం రాశాడు చెల్లికి.

వెంటనే జవాబు వచ్చింది. చెల్లి




చాలా ఆనందంగా వున్నట్లు ఉంది ఆ ఉత్తరంలో తండ్రిని చెల్లి బెదిరిస్తూ చెలరేగకుండా చూస్తుందట; తల్లిని తన ఫ్రెండ్స్ ఇంట్లో ఉంచుతానని అంటుంటే వల్లబడిపోతున్నాడట తల్లే చెల్లితో దెబ్బలాడుతుందట. తాను ఛస్తే అతని చేతుల్లోనే ఛస్తానుగాని ఎక్కడకు రానం టుందట. తనకోసం అయితే ఏడుస్తున్న దట-చెల్లి ఒక అబ్బాయిని ఇష్టపడిందట-త్వరలో ఒకటౌతారట. వివరాలన్నీ వైజయంతికి సంబరంగానే చెప్పాడుగాని చివరి విషయం రాబోయేసరికి నసిగాడు.

"ఏమిటి నసుగుతారు-సంతోషించక" వైజయంతి అంది.

"అది కాదండి ఆ అబ్బాయి ఎవరో ఏమిటో?" వైజయంతి నవ్వింది. ఇది వరకు వామనరావు అయితే ఈ సిట్యుయేషన్‌లో అతనే కులమో? ఏ శాఖో? అని ఛాందసంగా అడిగేవాడు. అభిరామ్ కొంచెం ఎడ్యుకేట్ అయ్యాడు గదా అందు చేత ఈ అడగడం అబ్బాయి గుణగణాల కోసం- గుడ్ అనుకుంది లోలోపల వైజయంతి.

"చూడండి...స్త్రీ ఎందుకు పురుషుడికి బానిసగా పడివుంటుందో స్పష్టంగా తెలిసిన యువతి మీ చెల్లెలు. గమనించారా ప్రేమించాను అనలేదు, ఇష్టపడ్డాను అంటున్నది. పెళ్ళిచేసుకుంటాం అనడం లేదు. ఒకటౌతాం అంటున్నది. ఆధునిక యువతికోసం ఆరాటపడడం అనవసరం. తన మంచిచెడ్డలు తనవి. చెడే స్వేచ్ఛ కూడా మనిషికి ఉన్నపుడు నిజమైన స్వేచ్ఛ వచ్చినట్లు...అంచేత మీకా ఆరాటం అనవసరం. మీరు చూడాలను కుంటున్నారా వాళ్ళనైనా ఇక్కడకు రమ్మనండి.. మీరైనా వెళ్ళి చూసిరండి."

అభిరామ్ కొంచెంసేపు మౌనం వహించి తిరిగి అన్నాడు.

"నిజంగా అది ఆ ఉద్దేశ్యంతో రాసిందంటారా?"

వైజయింతి భృకుటి ముడివేసింది ఆ ప్రశ్నకు.

"ఏ ఉద్దేశ్యంతో అని మీ అభిప్రాయం."

"అదే ఆ అమ్మాయికి ఉంపుడుగత్తెలా ఉంటాననేనా?"

"యూ షటప్..." ఆవేశంగా అరిచింది వైజయంతి.

"ఈ విషయంలో ఏ ఆడపిల్లను అన్నా నే సహించను. ఎంత తేలిగ్గా అన్నావు అభిరామ్. పిరికివాడిలా పారిపోయి వచ్చావుగాని ఆ నరకం నుండి ఆ తల్లిని తప్పించే ప్రయత్నం చేసావా? ఆ ప్రయత్నం ఆ అమ్మాయి చేసింది. కారుచీకట్ల నుంచి– అంధకారం నుంచి మానసిక శారీరక రోగాల నుంచి తయారైన స్త్రీ వికృతరూపమే పతివ్రత అని చదవలేదా. అలాంటి పతివ్రత నీ తల్లి. అయినా నీ చెల్లి ప్రయత్నించింది. నీ తండ్రిని బెదిరిస్తూ అతని శాడిజాన్ని విరోధిస్తుంది. స్త్రీపురుష సంబంధాలు ఎలా వుండాలో ఆ అమ్మాయికి తెలిసినట్లు నీకు తెలియదు- ఇప్పుడంటే అన్నావు గాని ఇంకెప్పుడూ అనకు. అయామ్ సారీ– నిగ్రహించుకోలేక అనేసాను...ఛీ..ఛీదర...." వైజయంతి అసహనంగా కదిలింది.

కందగడ్డలా అయింది అభిరామ్ మొఖం.

"అది కాదండి మా బంధువులు..."

"వ్వాట్...మీ బంధువులు... మీ తండ్రి రాక్షసత్వానికి ఇంటిల్లిపాది బలవుతుంటే ఏం చేశారు ఆ బంధువులు. మీ చెల్లెలుకి ఆ ఉద్యోగం- మీ కీ ఉద్యోగం లేకుంటే బంధువుల పంచన బ్రతకగలిగేవారా?- బ్రతికినా ఏవిధంగా? ఎంతకాలం?...అందుకనేనా మామయ్యగారింట్లో ఉంటున్నానని అబద్ధం ఆడారు? ఆ రోజులు పోయాయి అభిరామ్‌గారూ. స్నేహపరిధిని బట్టి మనిషిని అంచనాలు వేసే రోజులొచ్చాయి...ఆ బంధువులు ఏమంటారు? ఏం చేస్తారు?...వాళ్ళింట్లో యువతరం కూడా ఇదే పద్ధతిలోనే ఆత్మవంచన చేసుకుంటూ ఉంటారు. వాళ్ళలో తెగింపు గలవాళ్ళు ఇది చూసి తెగిస్తారు. మంచిదే లెండి...అయినా మీకు బంధువుల పట్ల ఈరోజు అంత ప్రాముఖ్యం చూపారెందుకో ఆశ్చర్యంగా ఉంది...పిచ్చి ఆలోచనలు మానండి. అక్కడకు వెళ్ళి ఈ పిచ్చి ప్రేలాపనలతో ఆ అమ్మాయి మనసు పాడుచేసే బదులు వెళ్ళకుంటేనే నయం..."

వైజయంతి స్నేహం నేర్పిన చురుకుదనానికి అతని పురుషాహంకారం లోపల లోపల లోడ్ కాసాగింది.

"మీ రెన్నయినా చెప్పండి నేను దీనికి అంగీకరించను...వెంటనే బయలుదేరి వెళ్తాను" ఆవేశంగా అన్నాడు.

"చెప్పుచ్చుకు కొట్టినట్లు చెల్లెలిచేత చీవాట్లుతిని తిరిగివస్తారు. ఇంతేనా మీరు చలాన్ని చదివి నేర్చుకున్న సంస్కారం? ఇంతేనా నీరు రంగనాయకమ్మని

అధ్యయనం చేసి నేర్చుకున్న ప్రీయాపం-థాంక్సండీ...ముందుగానే మీరెంత ఎదిగారో స్పష్టపరిచారు-మీ అందానికి మీ పర్సనాలిటికి సువర్ణానికి తావి అబ్బినట్లు అభ్యుదయకరమైర అభివృద్ధికరమైన భావాలు తోడైతే బాగుంటుందని భ్రమ పడ్డాను. అంతవరకు మీ రెదిగితే మీతో సహజీవనానికి సిద్ధపడదామనుకున్నాను. మీరంత ఎత్తుకు ఎదగలేరు...మీరా పేరుకు తగరు అభిరామ్... వామనరావే మీకు తగిన పేరు" అంతకంటే ఆవేశంలో ఊగిపోతూ అన్నది వైజయంతి.

"నన్నర్థం చేసుకోండి వైజయంతి గారు...మన మీ సమాజంలో ఉన్నాం. ఈ సంఘంలో బ్రతుకుతున్నాం. ముఖ్యమైన ఆచారాలు తప్పిస్తే ఎలాగండీ? అందునా పెళ్ళి విషయంలో...ప్లీజ్...నన్నర్థం చేసుకోండి."

అతనికి వైజయంతిని పోగొట్టుకోవాలని లేదు.

ముందు కదిపే ధైర్యంలేకగాని పెళ్ళి ప్రపోజల్ ఎలా చెయ్యాలా? అన్న సందిగ్ధం ఏనాటినించో ఉంది.

"అర్థంచేసుకున్నాను మిస్టర్ వామనరావ్... ఈ సమాజంలో ఈ సంఘంలో ఉంటున్నామనే స్పృహతోనేనా ఇల్లు వదిలి వచ్చారు. ఇంట్లోనుంచి వెళ్ళిపోయి స్నేహితుల సహాయంతో వుద్యోగం సంపాదించుకుని వర్కింగ్ విమెన్ హాస్టల్‌లో చేరిన చెల్లెకి అన్నగా ఏ సంఘ స్పృహతో మీరు ఏ విధంగా సహాయపడ్డారో నేను తెలుసుకోవచ్చా. ఇన్నాళ్ళు ఆ అమ్మాయి బ్రతుకు ఆ అమ్మాయి బ్రతుకుతుండగా లేనిది— ఇప్పుడు మరొకరితో జీవితాన్ని పంచుకుంటానంటే-సంఘం- సమాజం- నీతి గుర్తుకువచ్చి ఆ అమ్మాయికి గుర్తుచేద్దామని పరుగెత్తుతున్నారా?- ఓడిపోతావు మిష్టర్ వామనరావ్- ఘోరంగా ఓడిపోతావ్..."

"నన్నింకా మీరు అర్థంచేసుకోలేదు- మాటిగా అడిగేస్తున్నాను చెప్పండి. నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను- అంగీకరిస్తారా?"

షాక్ తిన్నది వైజయంతి. తరువాత పేలవంగా నవ్వింది సహజీవనానికి సిద్ధపడ్డానని చెప్తుంటే కథ మళ్ళీ మొదటికే తెస్తానంటాడేమిటి?

"అంగీకరించను- ఇప్పుడు నాకు 'బరవీ ఆఫ్ విలవీ' బాగా అర్థమౌతుంది. పెళ్ళి ఒక జైలు- భర్త ఒక జైలరు- భార్యా పిల్లలు బందీలు. అని నీ జీవితమే నీకు నేర్పినా నీకు బుద్ధిరాలేదు నీ చెల్లి, నువ్వు స్వేచ్ఛకోసమే గదా విశాల ప్రపంచంలోకి వచ్చారు. మీ అమ్మ సంకెళ్ళు తీసినా పారిపోని ఖైదీ పతివ్రత. ఆవిడ విషయం అనవసరం... మువ్వు భర్త అనే జైలరు పదవిని ఆశిస్తున్నావు. నీ శాడిష్ట్ పురుషాధిక్యత ప్రదర్శించే అవకాశంకోసం ఎదురుచూస్తున్నావు.

పెళ్ళి అనే జైలులో నేను ఖైదీని కాను- కాలేను-చిత్రమైన స్థితి- ఖైదీలే ఇక్కడ జైలర్‌కు పోష్టులు కోరి ఇస్తారు... ఆ పోష్ట్‌కోసం ఇంకెక్కడైనా ప్రయత్నించు. భర్త అనబడే ప్రతి మగాడు విలనే నా దృష్టిలో- నౌ ప్లీజ్- గెట్ అవుట్-"

నిప్పులు కురిపిస్తూ అన్నది వైజయంతి.

ఎన్నడూ లేనంత తేలిక భావంతో తొలిసారిగా చూసాడు వామనరావు.

అతని నంగిరితనాన్ని వదలకొట్టి భావప్రకటన నేర్పిన వైజయంతికి ఆ పని చేసినందుకు ఆ చూపులకు పశ్చాత్తాపం కలిగింది.

"మిస్ వైజయంతీ-నీ విలాసానికి-కామదాహానికి నన్ను వాడుకుందామనుకున్నావన్నమాట-డామిట్- నీ మత్తులో పెళ్ళిపెటాకులు లేకుండా పడి ఉంటే- సంపాదించినదంతా దోచుకుంటూ..."

"స్కాండ్రల్-" మధ్యలోనే అందుకుంది వైజయంతి.

"ఆర్థికంగా నీ కంటే నేనే అధికంరా దౌర్భాగ్యుడా- ఆర్థిక అసమానతలులేని స్త్రీపురుష సంబంధాలు ఆరోగ్యకరం అని నేను భావించాను. భావిస్తున్నాను. నీ తండ్రికి నీ తల్లి దొరికింది గాని...నీకు దొరికే ఖైదీ- నీ వ్యక్తిత్వానికి-కసితో వ్యభిచారి అయి తీసుకుంది- వేశ్య ఆవిర్భవించింది భర్తగా- విటుడిగా పురుషుడు పాటించే ద్వంద్వ నీతివలన కాదూ- వెళ్ళిపో- నేనేం చేస్తానో నాకే తెలియదు" పిచ్చిగా అరిచింది వైజయంతి.

విసురుగా వెళ్ళిపోయాడు వామనరావు

ఆ తరువాత వారం పదిరోజులు మామూలుగా గడిచింది.

వైజయంతి అంటే అసూయపడే వాళ్ళు నవ్వుకున్నారు, చెవులు కొరుక్కున్నారు. వైజయంతి అంటే అభిమానించే వాళ్ళు విషయమేమిటని అడిగి తెలుసుకున్నారు.

వామనరావు వారం రోజులు లీవు పెట్టాడు. బహుశా చెల్లెలు దగ్గరకు వెళ్తాడేమో? ఆ మరునటి రోజు...

"ఏమిటండీ?- వామనరావుగారి పేరు అభిరామ్‌గా మీరే మార్చారు- మళ్ళీ వామనరావని అంటున్నారు- ఏం జరిగిందండీ?" గుమస్తా సంగమేశం కూపీలాగే ప్రయత్నం

"అది ఇప్పుడు చెప్పక తప్పదంటారా?- అప్రోప్రి సిద్ధంగా లేదు. రేపు సిద్ధం చేసుకుని వచ్చి చెపుతాలెండి" నవ్వుతూనే అంది.

సంగమేశం నోరు మూసుకున్నాడు.

ఆ సాయంత్రం విమల వైజయంతితో ప్రత్యేకంగా మాట్లాడాలంది.

ఇద్దరూ కలిసి సరస్వతి పార్కులోకి నడిచారు.

"ఏమిటి వైజయంతీ?- ఇలాంటి కూతలు వింటున్నాం- విని ఊరుకుం

టున్నాం" ఇంకా కూర్చోకముందే అసహ నంగా అంది విమల.

"నేనేం వినలేదు... అయినా ఇలాంటి పెంట తిరిగి మన మీదకే చిమ్ముతుంది" వైజయంతికి వినాలని లేదు. విమల చెప్ప కుండాను ఊర్కోదు.

"పేయింగ్ గెస్ట్‌గా ఉన్న వామన రావు ఫోంచేసి తన రూమ్‌కు వెళ్ళిపోయే వాడట గదా?... ఒకరోజు రాత్రి మా అమ్మ కూడా లేనివేళలో బలవంతం చేసి ఉండమని అసభ్యంగా ప్రవర్తించా వట- వేరే పెళ్ళి చేసుకుంటే చేస్కో- ఈ సంబంధం ఇలాగే సాగనిద్దాం అన్నా వట... ఇలాంటి కూతలకు జవాబు చెప్ప కుంటే ఎలా?" రోషంగా అన్నది విమల.

"నువ్వు నమ్మావా?" నవ్వుతూ అన్నది వైజయంతి.

"నే నెలా నమ్ముతానులే..."

"అది చాలు... సహజీవన సహచ రుడిగా అతడిని ఊహించిన మాట నిజమే... రూపం పర్సనాలిటీ చాలదు విమలా... మైండ్ మెచ్యూర్ కూడా అయి ఉండాలి... అంతవరకు ఎదురు చూస్తాను గాని... తొందరపడను. ఇకలే ఆ వెధవ గురించి మన సమయం ఎం దుకు పాడుచేసుకోవడం- బుర్ర తిరిగి పోతుంది. పద కొంచెం చాయ్ తాగి మా ఫ్రెండ్‌వాళ్ళింట్లో 'శ్రీ 420' వీడియోలో చూద్దాం... మనసు తేలికౌతుంది."

బరువైన మనసుతో ఆ పార్క్ నుంచి బయటకు వచ్చారిద్దరు.

వారం తరువాత వామనరావు మొఖం వేలాడేసుకు వచ్చాడు ఆఫీసుకి. తరువాత తరువాత తెలిసింది. ముందు తల్లితో ఇదంతా చెప్పి ఆమెను కూడగట్టుకుని చెల్లెలికి బుద్ధిచెబుదా మనుకున్నాడట. ఇంతవరకు దాని బ్రతుకు అది చక్కగా బ్రతుకుతోంది. అదెలా అయినా తెలి వైనదే పొరపాటుచేయదు అని వెనకేసు కొచ్చిందట వాళ్ళమ్మ. ఇక అలా కాదని ఈ హీరోయే బయలుదేరి వెళ్ళాడట. సీతలు- సావిత్రులు- అనసూయలు... అన్ని రకాల ఉదాహరణలతో చెపితే హాస్టల్ అమ్మాయిలంతా అబ్బా ఎంత ధర్మకోవిదుడు అంటాదనుకున్నాడు గాబోలు.

"నా నిర్ణయం మారేది లేదన్నా... నువ్వు చెప్పే కాలంలో స్త్రీ లెవరూ ఇంతగా ప్రపంచాన్ని చూడ లేదు. ఇంతగా జీవితాన్ని అనుభవించలేదు... నా జీవితానికి మంచైనా చెడైనా నేనే బాధ్యురాలిని కావాలనుకుంటున్నాను. నాన్న కొట్టినప్పుడు అమ్మ అంటుంది చూడు 'ఇలాంటివాడి కిచ్చి నా గొంతు కోసారు అని...' నేనలా అనను. ఇందులో వైఫల్యం చెందినా జీవితం నుంచి ఓ పాఠాన్ని నేర్చుకుని ముందుకు సాగు తాను. ఆడపిల్ల మారిందన్నా..."

"అది కాదమ్మా..."

"అబ్బా- ఆ పాత నీతులు చెప్పకండి

చీదర వేస్తుంది. మీరింత ఆధునికంగా కనపడుతున్నారు. మీ బుర్రలో మాత్రం ఈ పుచ్చుభావాలు ఏమిటండీ? అస హ్యంగా?... మీ సిస్టర్ సరైనవాడినే సెలెక్ట్ చేసుకుందిలెండి. ఎవరు ఎవరికి యజమానులు కారు. ఎవరు ఎవరికి బానిసలు కారు. అదో స్వీట్ హోమ్. అందులో సర్వం ఆ ఇద్దరి సంపాదన తోనే ఏర్పడి ఉంటుంది- మీరు మారా లండి- మీ సిస్టర్ చెప్పిన దానిబట్టి మీ ఇంటి స్థితే మీకు గుణపాఠం నేర్పి ఉండాలే?"

ఆశ్చర్యం ప్రకటిస్తూ ఓ హాస్టల్ అమ్మాయి అంది.

"ఎందుకు నేర్పుతుంది? మా బాబు మా అమ్మకు ఇంత కష్టపెట్టాడు. నే వింతకంటే ఎక్కువ కష్టపెట్టగలను అని పురుషాహంకారం అసంకల్పంగా రంకెలు వేస్తుంది. ఇంకా ఇంకా అజ్ఞా నంలో ఆడపిల్లలున్నంతవరకు ఈ ఆటలు ఇలానే సాగుతాయి- డామిట్-"

విసురుగా అన్నది మరో అమ్మాయి.

ఐరనీ ఆఫ్ విలనీ వైజయంతి మాటలు గుర్తుకొచ్చాయి వామనరావుకి.

"భర్త అనగానే విలనీ ప్రవేశిస్తుంది మిష్టర్. ఇన్నాళ్ళు ఈ సమాజం వివాహ బంధంలో హీరోయిన్‌ని విలన్‌ని కలుపుతూ రాక్షసంగా వినోదిస్తూ వచ్చింది. ఇప్పుడు సహజీవనంలో హీరోయిన్ హీరోతో జీవితం పంచు కుంటుంది—మీరు చలాన్ని చదవండి." మరో అమ్మాయి ఉచిత సలహా పారేసింది.

ఇవన్నీ విమలకు చెప్పాడు వామన రావు సిగ్గుతో చితికిపోతూ. వైజయంతి మొహం చూడడానికే సిగ్గేస్తుందన్నాడు. నిజంగా మారిన కాలంలో స్త్రీని అర్థం చేసుకోలేదన్నాడు.

విమల యీ విషయం వైజయంతికి చెప్పింది.

"దాందేముంది...అవివేకాన్ని ఒప్పు కున్నాడు గదా. స్నేహితుడిగా ఉండొచ్చు అంతే..." వైజయంతి అంది.

ఆ మాట విని సంతోషించాడు వామన రావు.

చలం స్త్రీని మరోమారు చదవడానికి ఉద్యమించాడు.

